***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**విజయవాడ,**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :** **తేది : 18 మే, 2020.**

## వామపక్ష నేతల నిర్బంధానికి ఖండన

విద్యుత్ ఛార్జీల పెంపుదలను, కేంద్ర విద్యుత్ చట్ట సవరణను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని కోరుతూ రాష్ట్ర వ్యాపితంగా 10 వామపక్ష పార్టీలు ఈరోజు ఇచ్చిన నిరసన కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడాన్ని 10 వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్దతుల్లో లాక్‌డౌన్ నిబంధనలకు లోబడి నిరసన తెలియజేయాలనుకున్న వామపక్ష పార్టీల నాయకులను ఈరోజు ఉదయం సిహెచ్. బాబూరావు సిపిఐ(యం) , జల్లి విల్సన్ (సిపిఐ) లను గృహనిర్బంధం చేశారు. గత రాత్రే అనేకమంది కార్యకర్తలకు నిరసన కార్యక్రమాలు చేయవద్దంటూ నోటీసులు జారీ చేశారు. ఈ రోజు ఉదయం నిరసన నిర్వహించదలచుకున్న యం.బి.వి.కె. రోడ్డును బారీకేడ్లతో పూర్తిగా దిగ్బంధనం చేశారు. సిపిఐ(యం) కార్యాలయం వద్ద పోలీసులు మోహరించి అయినా వామపక్ష పార్టీల నాయకులు పి.మధు, కె.స్వరూపరాణి, పి.మురళీకృష్ణ, బి.తులసీదాస్, వి.వెంకటేశ్వర్లు, ఎ.మాల్యాద్రి, (సిపిఐ(యం)), రావుల వెంకయ్య, అక్కినేని వనజ, రవీంద్రనాథ్ (సిపిఐ), ఖాదర్ భాషా (యంసిపిఐ(యు)), సుధీర్, (ఎస్‌యుసిఐ(సి) తదితరులు శాంతియుతంగా సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయం వద్ద జయప్రదంగా నిర్వహించారు. నిరసన తెలపడానికి యం.బి.విజ్ఞానకేంద్రానికి వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణను పోలీసులు అరెస్టు చేశారు. నిరసన తెలిపి బయటికి వెళ్తున్న సిపిఐ నాయకులు రవీంద్రనాథ్, ఎస్‌యుసిఐ(సి) నాయకులు సుధీర్‌ను అరెస్టు చేశారు.

ఇటువంటి నిర్బంధ పరిస్థితుల్లో కూడా రాష్ట్రవ్యాపితంగా పిలుపును జయప్రదం చేసిన వామపక్ష పార్టీల కార్యకర్తలకు అభినందలు తెలియజేస్తున్నాము.

రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి అప్రజాస్వామిక పద్దతులను విడనాడి విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, కేంద్ర విద్యుత్ చట్ట సవరణను వ్యతిరేకంచాలని డిమాండ్ చేస్తున్నాము.

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి
వామపక్ష పార్టీల తరపున

**సిపిఐ, సిపిఐ(యం), సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ(యంఎల్), యంసిపిఐ(యు), సిపిఐ(యంఎల్) లిబరేషన్, సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ, యస్‌యుసిఐ(సి), ఫార్వర్డ్‌బ్లాక్ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ**